



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 14 అక్టోబర్ 2025 - పేజీలు 8




ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారితో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు

## వందశాతం ఉత్తీర్ణతకు యాక్షన్ ప్లాన్

గుంటూరు మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య బ్యూరో

విద్యార్థుల సంరంక్షణే ప్రప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లపై తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. డయేరియా, వివిధ రకాల జ్వరాలు నమోదైతే ఎలా స్పందించాలో తెలుపుతూ మెటీరియల్ పంపిణీ

వివరాలు 3 లో..

“జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల్లో భోజనం, తాగు నీరు, వసతులు, ప్రథమ చికిత్స, పారిశుద్ధ్యం వంటి కనీస వసతుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాఅధికారులను ఆదేశించారు.”




## ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని నిలుపుతాం

- కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో ఏపీ ప్రతిపాదనలు సమర్పణ..పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను మంత్రి దుర్గేష్ ప్రజెంటేషన్

- దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉదయ్ పూర్ లో రెండు రోజుల పాటు జరుగనున్న సమావేశాలు మంత్రి దుర్గేష్ తో పాటు ఉదయ్ పూర్ వెళ్లనున్న పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి



**గుంటూరు మేజర్ న్యూస్:** దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించను న్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమా ణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో ‘ఛాలెంజ్ మోడ్’ లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు

వివరాలు 3 లో..

## సీఆర్డీఏ భవనం ప్రారంభించిన సీఎం



**గుంటూరు మేజర్ న్యూస్:-** రాజధాని నిర్మాణాల పూర్తికి సమయాన్ని నిర్ధేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు ప్రతి ఫ్లోర్‌ను పరిశీలించారు. ఏ అంతస్తుల్లో ఏయే కార్యాలయాలు ఏర్పాటు చేశారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత సీఆర్డీఏ భవనంలో రాజధాని నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పనులు ప్రారంభించిన చోట నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. “ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనులకు ఏమైనా ఇబ్బందులు వచ్చినా... వర్షాకాలం పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయిలో పనులు పరుగులు పెట్టించాలి. ఆర్థిక పరమైన ఇబ్బందులు లేవు. ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా చెబుతాను.” అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్షలో కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్, మున్సిపల్ శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే విశాఖ సదస్సు లక్ష్యం

- సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహకాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహణ
- సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు లోకేష్ ఆహ్వానం



**గుంటూరు మేజర్ న్యూస్:** రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకట్టుకోవడం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడంతో పాటు సరికొత్త ఆలోచనలకు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత ఆర్థిక, సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్ఠించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సచివాలయంలో సోమవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఐఐ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు సీఎం తెలిపారు. అలాగే వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, లీడింగ్-గ్లోబల్ సీఈవోలను ఆహ్వానించాలని నిర్దేశించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్స్‌ఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం సదస్సు లక్ష్యంగా ఉండాలని సూచించారు. అతిథులకు అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని, విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు.

**విశాఖలో 4వ సారి సీఐఐ సదస్సు :**

సీఐఐ భాగస్వామ్య సదస్సు నవ్యాంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం ఇది 4వ సారి. గతంలో 2016, 2017, 2018లో మూడు సార్లు విశాఖలోనే నిర్వహించారు. ఇప్పుడు విశాఖనే సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి సీఐఐ సదస్సు ‘టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్-నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్’ థీమ్‌తో మొత్తం 13 సెషన్లుగా జరగనుంది. 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది దేశ, విదేశీ సీఈవోలు, 40 దేశాల నుంచి ప్రతినిధులు, అలాగే 13మంది కేంద్ర మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జీ20 దేశాలు, మిడిల్ ఈస్ట్, యూరప్, ఆసియా, పశ్చిమాసియా తదితర ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.

**రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి:**

‘గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. రాష్ట్రం త్వరలోనే కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుంది. సదస్సులో ఈ అంశాలు, రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువ ఉన్నందున... వేగంగా పనులు పూర్తి చేయాలి. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఇవీ సెషన్లు:**

ట్రేడ్, జియోఎకనామిక్ ఫ్రేమ్ వర్క్, టెక్నాజజీ-ఇన్నోవేషన్, డిఫెన్స్, ఏరోస్పేస్, హెల్త్ కేర్, బయోటెక్నాలజీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్

వివరాలు 3 లో..



## పంచాయతీ గ్రేడింగ్‌ల కుదింపుతో కార్యదర్శులకు మేలు

**పెనుకొండ/ శ్రీ సత్యసాయి:** అయిదు గ్రేడ్ల నుంచి నాలుగు గ్రేడ్లగా పంచాయతీల విభజన వల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు రుణపడి ఉంటారన్నారు. పంచాయతీ గ్రేడింగ్‌లు అయిదు నుంచి నాలుగుకు కుదించడంపై పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు మంత్రి సవిత సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ మేరకు పంచాయతీలను 4 గ్రేడ్లగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుదించారన్నారు. దీనివల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. పంచాయతీ ఉద్యోగుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ ల వల్ల కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని, సకాలంలో పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పలువురు పంచాయతీ కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు నిర్ణయం కొనుగోలు శక్తిని పెంచేందుకే: కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుతం తీసుకున్న జిఎస్టీ తగ్గింపు నిర్ణయం ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి దోహదపడుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల భవిష్యత్ ఆర్థిక ధోరణులు" అంశంపై నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రత్యేక అధికారి చల్లా ఓబులేసు అధ్యక్షతన ఆర్థిక నిపుణులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలతో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించని షాప్ ల పై చర్యలు తీసుకుంటామని, వార్డ్ ల వారీగా ప్రజలకు తగ్గిన జిఎస్టీపై కరపత్రాల ద్వారా అవగాహన కల్గిస్తున్నామని తెలిపారు. చార్టర్డ్ అకౌంటెంట్స్ రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సాదారణ, మధ్య తరగతి వారికి నిత్యావసర వస్తువులపై జిఎస్టీ రద్దు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఇచ్చిన సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్ కు దోహదం చేస్తుందన్నారు. జిఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు చేయడానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజలతో పాటుగా వ్యాపారులకు కూడా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సెమినార్ లో గుంటూరు నగరంలోని ఆర్థిక నిపుణులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలు, జిఎంసి డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, మేనేజర్ బాలాజి బాష తదితరులు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా మద్యం మాఫియా నడుపుతున్న వైసీపీ, టీడీపీ

### -బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ, టీడీపీ లు కలిసికట్టుగా మద్యం మాఫియాను నడుపుతున్నాయని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాద విమర్శించారు. సోమవారం ఆయన మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సాధారణంలో ఏదైనా రాష్ట్రం గురించి మాట్లాడాలంటే అభివృద్ధి, సంక్షేమం గురించి చర్చిస్తారని, కానీ ఏపీ గురించి మాత్రం ఎక్కడికి వెళ్లినా నకిలీ మద్యం, మద్యం కుంభకోణాల గురించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం ద్వారా ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటోందన్నారు. చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితం శాంతి భద్రతలు, నకిలీ మద్యం గురించి మాట్లాడారని, ఆయన మాటలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో జరుగుతున్న అన్ని అంశాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ అరికట్టామని చెబుతున్న చంద్రబాబు ఎన్నికల ముందు విశాఖలో డ్రగ్స్ కంటైనర్ పట్టుబడిందని నానా హంగామా చేశారని, అధికారంలోకి వచ్చాక ఆ కంటైనర్ ఏమైందో కనీసం పట్టించుకోలేదన్నారు. ఐక్యరాజ్య సమితికి వెళ్లే ఎంపిల బృందంతో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని పంపడం వెనుక చంద్రబాబు సహకారం ఉందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తిని ఐక్యరాజ్యసమితికి వెళ్లేందుకు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. అరెస్ట్ చేసినందుకు ప్రతిఫలంగా మిధున్ రెడ్డిని ఎంపిల బృందంతో కలిపి ఐక్యరాజ్యసమితికి పంపడానికి చంద్రబాబు సహకరించారని దుయ్యబట్టారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చంద్రబాబు నాయుడికి రహస్య మిత్రత్వం ఉందని ఆరోపించారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఏదో ఒక రూపంలో తన మిత్రుడు పెద్దిరెడ్డికి మేలు చేస్తూనే ఉంటాడని, కూటమి అధికారంలోకి వచ్చాక భూ కబ్జాలు, మదనపల్లి ఫైల్స్ ఇలాంటి ఎన్నో ఆరోపణలు వచ్చినా పెద్దిరెడ్డిపై కేసు నమోదు చేయలేదన్నారు. పెద్దిరెడ్డి, చంద్రబాబు ఇద్దరూ రహస్య స్నేహితులని ఎద్దేవా చేశారు. పెద్దిరెడ్డికి విదేశాల్లో లిక్కర్ వ్యాపారాలకు బినామీగా ఉన్న



జయచంద్రారెడ్డికి టిక్కెట్టు ఇవ్వవద్దని టిడిపి నేతలు, కార్యకర్తలు ఆందోళనలు చేసినా చంద్రబాబు నాయుడు ఆయనకే టిక్కెట్టు ఇచ్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో తయారు చేసిన మద్యానికి జె బ్రాండ్ అని పేరు పెట్టి ప్రజలను మభ్య పెట్టిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు అదే కంపెనీల నుంచి పేర్లు మార్చి మద్యాన్ని ఎలా కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. అబిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప బిసిలకు టిడిపితో ఒరిగిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు బిసి పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రక్షణ చట్టం తీసుకురావాలని సవాల్ విసిరారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రతి రోజూ ఏదో ఒక చోట బిసిలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు నైతిక విలువలను మరిచి ప్రవర్తిస్తున్నారని వారికి చాగంటి వారి చేత నైతిక విలువల పాఠాలు చెప్పించాలన్నారు. నైతిక విలువలు నేర్చుకుంటే ప్రజా సమస్యలు తెలుస్తాయని ముందు ఆ పని చేయండని రామచంద్ర యాదవ్ హితవు పలికారు.

## ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరణ



మాచర్ల మేజర్ న్యూస్: :మాచర్ల ప ట్ట ణ ం వై. యస్. ఆర్. సి. పి కార్యాలయం నందు వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కాలేజ్ లను పీపీపీ కి ఇవ్వడం రద్దు చేయాలని కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన పల్నాడు జిల్లా వై. యస్. ఆర్. సి. పి అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

## యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు

**గుంటూరు జిల్లా పరిషత్తు మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్‌ను విశాఖకు తీసుకురావటం ఆంధ్రప్రదేశ్ యువతకు మేలు జరుగుతుందని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గతంలో కూడా ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ తీసుకువచ్చారని గుర్తు చేశారు రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక పరిశ్రమలు ప్రపంచంలోని ప్రముఖ సంస్థలను ఆయన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేలా కృషి చేస్తున్నారన్నారు. ఏపీలోని యువతకు ఉద్యోగాలు కల్పించి రాష్ట్రం అభివృద్ధి చెందటానికి ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే పరిశ్రమలకు వెనువెంటనే అనుమతులు లభించి వాటికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఈ 16 నెలల పాలనలో 11. 20 లక్షల పెట్టుబడులు వచ్చాయని, దీంతో 9.5 లక్షల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. పరిశ్రమలు వేగంగా స్థాపించడానికి 26 పాలసీలు రూపొందించారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయం వల్ల శరవేగంగా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.



## మాచర్ల మాల మహానాడు ఆధ్వర్యంలో విజయ్‌కు ఘన సన్మానం



**మాచర్ల, మేజర్ న్యూస్:** సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ పాత్రికేయ రంగంలో గత ఎన్నో సంవత్సరాలుగా చేసిన సేవలను గుర్తించి గత నెలలో శ్రీశ్రీ కళావేదిక వారు హైదరాబాద్ బిర్లా మందిర్లో జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలో మాచర్ల పట్టణం 25వ వార్డులో ఆదివారం రాత్రి మాల మహానాడు నియోజకవర్గ ఉద్యోగస్తులు సంఘం అధ్యక్షుడు చింతమళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో పట్టణ అధ్యక్షుడు, 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డ చంద్రశేఖర్, సంఘ పెద్దలు బొమ్మళ్ల వెంకట్రావు, దార్ల వేణు, చింతమళ్ల అడవి రాముడు, అంజిల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసుడు తమ సోదరుడు పగిడిపల్లి విజయ్ జాతీయస్థాయిలో పురస్కారం అందుకోవడం తమ జాతికి ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో మాల మహానాడు సంఘీయులు బుట్టి మారుతి, దొడ్డ కృష్ణ, చింతమల్ల శ్రీనివాసరావు, నరేష్, వెంకటేష్, పగిడిపల్లి పున్నారావు, కొమ్ము విజయ్, దాసరి ముక్కంటి, సవరయ్య, రఘు, ప్రసాద్, వేముల ధనలక్ష్మి, మందుల విజయలక్ష్మి, దాసరి శిరీష, దొడ్డ రమణ పలువురు ఉన్నారు.

## రైతుల, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** రైతుల, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు డిమాండ్ చేశారు. సోమవారం పెదనందిపాడు తహశీల్దార్ కు రైతాంగ సమస్యల మీద వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటశివరావు మాట్లాడుతూ మండలంలో యూరియా, డిఏపి కొరత తీవ్రంగా ఉందని, అదనుకు ఎరువులు అందించలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొరత లేకుండా ఎరువులు రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న శనగల సబ్సిడీ క్వింటాలుకు 5,850 రూపాయలకు ఇస్తామని చెబుతున్నారని, బహిరంగ మార్కెట్లో క్వింటాలకు 5,500 రూపాయలకు వ్యాపారస్తులు రైతుల వద్ద కొంటున్నారని తెలిపారు. 90 శాతం సబ్సిడీతో ఎర్ర శనగ విత్తనాలు అందించాలని కోరారు. సూక్ష్మ పోషకాలు జింకు, జిప్సం, బోరాన్ వంటివి గతంలో ఇచ్చిన విధంగా ఉచితంగా అందజేయాలని కోరారు. సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు అవసరమైన వారందరికీ అందించాలని కోరారు. కౌలు రైతులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు వారికి అందజేయాలని కోరారు. నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలు కల్పించాలని, 600 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కార్మికులకు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు, మద మంచి అప్పారావు, మాకినేని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం



అమరావతి నేటి దినపత్రిక సూర్య బ్యూరో: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్ధానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 152 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్ధాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అధికారులకు మేయర్ ఆదేశాలు జారి



**గుంటూరు మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బిల్లులను నిధి పోర్టల్ ల్లో ఈ నెల 16వ తేదీలోపు చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బిల్స్ నిధి పోర్టల్లో అప్ లోడ్ అంశంపై నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తమ చాంబర్ లో ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు పారదర్శకంగా ఉండెందుకు నిధి పోర్టల్లో ఆన్ లైన్ ద్వారా అప్ లోడ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా అప్ లోడ్ చేయాలన్నారు. ఈ నెల 16వ తేదీ గడువుగా నిర్దేశించుకొని అప్ లోడ్ పూర్తీ చేయాలన్నారు. కమిషనర్ తొలుత ఏఈల వారీగా జరిగిన పనులు, అప్ లోడ్ చేసిన బిల్లుల వివరాలను పరిశీలించి, మాట్లాడుతూ బిల్లులను నిధి పోర్టల్ ల్లో అప్ లోడ్ చేయడంలో ఏఈలు జాప్యం చేస్తున్నారని, 16వ తేదీ అనంతరం పెండింగ్ ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు మీటింగ్ లు ఏర్పాటు చేసి బిల్లుల అప్ లోడ్ పై సమీక్షించామన్నారు. నిధి పోర్టల్లో బిల్లుల అప్ లోడ్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబందిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, వేగంవంతంగా చేసేలా డిఈఈలు భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణుగోపాల్, విష్ణు, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే విశాఖ సదస్సు లక్ష్యం

మొదటిపేజీ తరువాత..

-సప్లయ్ చైన్, సస్టెయినబిలిటీ-క్లీన్ ఎనర్జీ, లెవరేజింగ్ టెక్నాలజీ అంశాలపై సెషన్లు జరుగుతాయి. అయితే ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఇప్పటికే పలుదేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను మంత్రి లోకేష్ ఆహ్వానించడంతో రోడ్‌షోలు నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చందర్జిత్ బెనర్జీ పాల్గొన్నారు.

## ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని నిలుపుతాం

మొదటిపేజీ తరువాత..

అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని, రెండు రోజుల ఉదయ్ పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో పాటు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

## వందశాతం ఉత్తీర్ణతకు యాక్షన్ ప్లాన్

మొదటిపేజీ తరువాత..



చేయాలన్నారు. కాచి వడగట్టిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరిచి ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేయించాలన్నారు. అన్ని వసతి గృహాల్లో మూడు రోజుల్లోగా తాగు నీటి పరీక్షలు నిర్వహించి నివేదిక సమర్పించాలన్నారు. బయటినుంచి ఆహార పదార్థాలను నిషేధించాలన్నారు. వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. వసతి గృహాల్లో పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. నిర్బంధ విద్యను అభ్యసించే హాస్టల్ విద్యార్థులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఫెయిల్ అవ్వకూడదన్నారు. వంద శాతం పాస్ పర్సెంటేజీ సాధించేందుకు రిసోర్స్ గ్రూపు ఏర్పాటు చేసి అత్యున్నత ఫలితాలు సాధించిన ఉపాధ్యాయుల మార్గాలు అందరు ఉపాధ్యాయులు ఫాలో అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, డీఎంహెచ్వో రవి, డీపీఓ నాగేశ్వర్ నాయక్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి జెడ్పీ పాఠశాలలో నూతనంగా ఉపాధ్యాయుల నియామకం



వెల్దుర్తి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో భాగంగా నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో స్థానం సంపాదించిన ఇద్దరు ఉపాధ్యాయులు వెల్దుర్తి జిల్లా పరిషత్ పా ఠ శా ల లో సోమవారం తమ ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఆనందంతో, వారు విద్యార్థులతో కలిసి సెల్ఫీ తీసుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు వారిని హృదయపూర్వకంగా స్వాగతించారు. నూతనంగా చేరిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ., విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములవడం గర్వంగా ఉందన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తాం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## దీపావళి స్టాల్స్ అనుమతికి 15 వరకు గడువు- సబ్ కలెక్టర్ సంజనా సింహ

**తెనాలి, మేజర్ న్యూస్:** దీపావళి పండుగను పురస్కరించుకుని తాత్కాలికంగా బాణాసంచా విక్రయ దుకాణం ఏర్పాటుకు 15 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. లాటరీ పద్ధతిలో ఎంపికచేసే స్టాల్స్ కోసం ఆసక్తి కల్గిన వ్యాపారులు ఆయా మండల తహశీల్దారు కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా బాణసంచా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం ర్యాలీ

**లఓ**మండల కేంద్రమైన నకరికల్లులో కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జి.కాశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు జరిపి మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు దీనిలో భాగంగా నిత్యవసర సరుకులు స్టేషనరీ తదితర సామాగ్రి పై జీఎస్టీ తగ్గింపు వచ్చిందన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లపై కూడా జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేవీ శివప్రసాద్ పంచాయతీరాజ్ ఏఈ కె.సురేష్ మండల్ పరిషత్ జూనియర్ అసిస్టెంట్ వి. ఎస్. ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ కొండవీటి లక్ష్మీ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు

## విజయవాడలో రోడ్ సేఫ్టీపై హెూం మంత్రి అనిత సమీక్ష



విజయవాడ: రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ ఏడీజీ కృపానంద త్రిపాఠి (ఐపిఎస్), డీఐజీ విజయరావు (ఐపిఎస్), మల్లికా గార్గ్ (ఐపిఎస్ %-% టెక్నికల్ సర్వీసెస్)తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న ట్రాఫిక్ చలానా సిస్టమ్, సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు నిర్వహణ కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) వినియోగంపై హెూం మంత్రి అధికారులకు పలు సూచినలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి, ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ



సత్తెనపల్లి రూరల్,మేజర్ న్యూస్ : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణకు పార్టీ శ్రేణులు నడుంబిగించాలని వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆయన ముప్పాళ్ళ మండలంలోని లంకెలకూరాడు గ్రామాన్ని సందర్శించారు. స్థానికులతో కలిసి ఆయన సంతకాల పోస్టర్ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా గజ్జల... మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయలేక చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేట్‌పరం చేస్తూ వైద్యాన్ని పేదలకు దూరం చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని గ్రామాలు, వార్డుల్లో పర్యటిస్తే ప్రజల చైతన్యం చేస్తామన్నారు. పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారూరి పద్మావతి రామలింగారెడ్డి, పల్నాడు జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఇందూరి నర్సింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండేఎద్దుల వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చావా రమేష్ బాబు, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, సర్పంచ్ సైకం వెంకటప్పరెడ్డి, ఎంపీటీసీ మేడ వెంకటరమణ వీరాంజనేయులు, బత్తుల బాలకోటి, షేక్ మస్తాన్వలి, ఏరువ అప్పిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, బత్తుల సాంబశివరావు, జింక జగన్మోహన్రావు, కొండ్రతి శ్రీనివాస్, సురేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు

**తెనాలి, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వేడుక కార్యక్రమం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మంగళవారం నిర్వహించనున్నట్లు కమీషనర్ అప్పలనాయుడు తెలిపారు. జీఎస్టీ 2.0 పై బిల్డర్స్, కాంట్రాక్టర్లు, డెవలపర్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, కన్స్ట్రక్షన్ మెటీరియల్ సప్లయర్స్ కు అవగాహన కల్పిస్తామన్నారు. కమర్షియల్ టాక్స్, మున్సిపల్, ఆర్ అండ్ బి, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

## కొల్లా రామన్ మృతి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రామన్(59) సోమవారం ఉదయం అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందారు. వారి భౌతిక కాయాన్ని సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, కాపు వెంకట సుబ్బారావు, పసుపులేటి శేషగిరిరావు లు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ కొల్లా రామన్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలిపారు. నల్లమడ రైతు సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు అని తెలిపారు. గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వారి మృతికి సిపిఎం మండల కమిటీ తరపున సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో హైకోర్టు సీనియర్ న్యాయవాది మానుకొండ ఉపేంద్ర, మంచి పుస్తకం నిర్వాహకులు కాపు శ్రీనివాస్ లు ఉన్నారు.

## జీకే జూనియర్ కాలేజ్ (విజేత) లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన



**మాచవరం, మేజర్ న్యూస్:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మాచవరం లోని జీకే జూనియర్ (విజేత)కాలేజ్ లో ఎంపీడీవో విష్ణు చిరంజీవి విద్యార్థులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వలన ఎటువంటి ప్రయోజనాలు పొందుతారు విద్యార్థులకు వివరించారు అలాగే విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని బాగా చదువుకొని మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ శిక్షణ తరగతుల ప్రారంభం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ శిక్షణ తరగతులను ఎంపీడీవో విష్ణు చిరంజీవి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మీ గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ శిక్షణా తరగతుల లో సర్పంచులు ఉపసర్పంచ్లు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక

**మంగళగిరి, మేజర్ న్యూస్:** గుంటూరు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మంగళగిరిలో నిర్వహించిన 20వ గుంటూరు జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ %-% 2025 లో అద్భుత ప్రతిభ కనబరిచిన



కోసూరి పరిణిక శతాక్షి, చేతన్ లు రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రేఖా నరేష్ బాబు తెలిపారు. మానవ వికాస మండలి ఆధ్వర్యంలో సోమవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖా కృష్ణార్జున రావు విజేత చిన్నారులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. చిన్నారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా విజేతలు కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో కోసూరి పరిణిక శతాక్షి స్వర్ణ, రజత పతకం, కోసూరి చేతన్ రెండు స్వర్ణ పతకాలు సాధించి కుటుంబానికి, మంగళగిరికి గౌరవాన్ని తీసుకువచ్చారని మంగళగిరి బుద్ధ విహార ట్రస్ట్ కార్యదర్శి పామర్తి రవి ప్రశంసించారు. నిర్మల ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ రేఖా నరేష్ బాబు మాట్లాడుతూ కాకినాడలో నవంబర్ మొదటి వారంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో చిన్నారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని దేవాదాయశాఖ ట్రిబ్యునల్ సూపరింటెండెంట్ తలగాని జ్యోతి, మానవతా వేదిక కన్వీనర్ గోలిమధు, దాసరి శ్రీనివాసరావు, వాకాముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట



**గుంటూరు మేజర్ న్యూస్:** రెండవ ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-26 పోటీలు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 6వ బెటాలియన్, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ క్రీడా ప్రాంగణం. మంగళగిరిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, విశిష్ట అతిథిగా రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. అనంతరం హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్ యూ) గుంటూరులోను, యోగా పోటీలు వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) అమరావతిలో జరుగుతాయి. 32 జట్లకు చెందిన 1010 మంది క్రీడాకారులు ఈ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ లో పాల్గొంటున్నారు. విశాఖలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 3,20,000 మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పిందన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, ప్రతి జిల్లాకు ఒక రిజర్వు ఇన్స్పెక్టర్ ను నియమించి (పోలీసు వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్) రాష్ట్రంలోని 75 వేల మంది పోలీసులకు, హోంగార్డులు సహా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడలు, సంగీతానికి, కళలకు కుల, మత, వర్గ విభేధాలుండవన్నారు.

**డీజీపీ హరీష్ కుమార్ గుప్తా......**

రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ "2వ ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-26 పోటీలకు అతిథ్యం ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ పోలీసులకు గొప్ప గౌరవమన్నారు. ఈ టోర్నమెంట్ కేవలం శక్తి, నైపుణ్య ప్రదర్శన మాత్రమే కాకుండా, పోలీసు సిబ్బందిలో స్నేహభావం, క్రమశిక్షణ, ఐక్యత పెంపొందిస్తునడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. క్రీడలు పోలీసు బలగాల మధ్య సాన్నిహిత్యం, విశ్వాసాన్ని పెంపొందిస్తాయి. క్రీడల్లో పాల్గొనడమే అసలైన విజయం. క్రీడాస్ఫూర్తి అని డీజీపీ ఉద్ఘాటించారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న వారందరికీ ఈ టోర్నమెంట్ చిరస్మరణీయ జ్ఞాపకాలు అందించాలని, ఆయా ఈవెంట్లలో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ డీజీపీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజీ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కె.వి. మోహన్ రావు, డీఐజీ అన్బురాజన్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ యొక్క ప్రాధాన్యతను, పోలీస్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ సంబంధించిన పలు విషయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట
## వైసిపి శ్రేణులు నిరసన

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆదేశాలతో పిడుగురాళ్ల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సోమవారం వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, నకిలీ మద్యం పై వెంటనే సీబీఐ దర్యాప్తు చేపించాలన్నారు.

## సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబందిత అధికారులతో సమన్వయం

**గుంటూరు మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బిల్లులను నిధి పోర్టల్ ల్లో ఈ నెల 16వ తేదీలోపు చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బిల్స్ నిధి పోర్టల్లో అప్ లోడ్ అంశంపై నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తమ చాంబర్ లో ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు పారదర్శకంగా ఉండెందుకు నిధి పోర్టల్లో ఆన్ లైన్ ద్వారా అప్ లోడ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా అప్ లోడ్ చేయాలన్నారు. ఈ నెల 16వ తేదీ గడువుగా నిర్దేశించుకొని అప్ లోడ్ పూర్తీ చేయాలన్నారు. కమిషనర్ తొలుత ఏఈల వారీగా జరిగిన పనులు, అప్ లోడ్ చేసిన బిల్లుల వివరాలను పరిశీలించి, మాట్లాడుతూ బిల్లులను నిధి పోర్టల్ ల్లో అప్ లోడ్ చేయడంలో ఏఈలు జాప్యం చేస్తున్నారని, 16వ తేదీ అనంతరం పెండింగ్ ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు మీటింగ్ లు ఏర్పాటు చేసి బిల్లుల అప్ లోడ్ పై సమీక్షించామన్నారు. నిధి పోర్టల్లో బిల్లుల అప్‌లోడ్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబందిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, వేగవంతంగా చేసేలా డిఈఈలు భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణుగోపాల్, విష్ణు, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

**తెనాలి, మేజర్ న్యూస్:** ధ్యానం ఒత్తిడిని తగ్గించి, ప్రశాంతతను, మానసిక స్పష్టతను పెంచడంతో పాటు, జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపర్చి భావోద్వేగ నియంత్రణకు ఎంతగానో దోహదపడుతుందని రోటరీ సభ్యురాలు డాక్టర్ వెలువోలు ఇందిరా పేర్కొన్నారు. సోమవారం చినరావూరు అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడి సభ్యుల పేర్లు ఏర్పాటుచేసిన మెడిటేషన్ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా ధ్యానం చేయడం వల్ల రక్తపోటు నియంత్రణలో సహాయపడటంతో పాటు, శారీరక మరియు మానసిక శ్రేయస్సుకు దోహదం చేస్తుంది. ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. భావోద్వేగాలను నియంత్రించుకోవడంలో సహాయపడుతుంది మరియు మొత్తం శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. మానసిక స్పష్టతను పెంచుతుందన్నారు. సడలించడం ద్వారా రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు. ధ్యానం వల్ల సానుభూతి పెరిగే అవకాశం ఉందన్నారు. మెదడులోని జ్ఞాపకశక్తి , ఏకాగ్రతకు సంబంధించిన భాగాలను బలపరుస్తుందని డాక్టర్ ఇందిర వివరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతోటి మెడిటేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ సభ్యులు కన్నెగంటి మురళీకృష్ణ పావులూరి రాంబాబు మల్లాది అర్జున వెలువోలు విద్యాసాగర్ ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీమద్యంపై వైఎస్సార్సీపీ పోరుబాట



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నకిలీమద్యంపై మంగళగిరిలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహించారు. ఈసందర్భంగా సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ మద్యం రాష్ట్రం మొత్తం ఏరులై పారుతోందన్నారు. చిత్తూరు జిల్లాలో టిడిపి నాయకుడు జయచంద్ర, అతని అనుచరులు నకిలీ మద్యం తయారు చేశారని ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి చిత్తూరు జిల్లా వరకు ఈ నకిలీ మద్యం తయారీ చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు నకిలీ మద్యం తయారీ చేసి.. బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపించారు. డబ్బుల కక్కుర్తి కోసం ప్రజల ప్రాణాలు తీసేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నకిలీ మద్యం తయారు చేయలేదని, మహిళలకు మాట ఇచ్చి మద్యాన్ని నియంత్రించామన్నారు. కూటమి ప్రభుత్వానికి దమ్ము ఉంటే నకిలీ మద్యంపై సీబీఐ దర్యాప్తు చేయించాలన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ...నాణ్యమైన మందు అని చెప్పి కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం సరఫరా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలి వెంకటకృష్ణ యాదవ్, ఆకురాతి రాజేష్, అమరా నాగయ్య, దాసరి అరుణ, కోటేశ్వరరావు, పచ్చల రత్నకుమారి, వేల్పుల ఎలీషా, ఈపూరి ఆదాం, వేమూరి వందనం, కట్టెపోగు భూషణం, పాల శ్రీనివాసరావు, మేడ వెంకటేశ్వరరావు, బొక్క అగస్టిన్, మల్లవరపు సుధారాణి, గ ఈదులముడి డేవిడ్ రాజు, చిలుకూరి ఫిలోమిన, చిలకా విక్టర్ ఇమ్మానియేల్, జంగా నాగిరెడ్డి, ఎర్రకోటి మల్లికార్జునరెడ్డి, రత్నాకరం శ్రీనివాసరాజు, సయ్యద్ గౌస్ మొహిద్దీన్, కొసనం శ్రీనివాసరావు, మాదాల గోపికృష్ణ, ఘర్నేపూడి సుభకర్, ర నూతక్కి జోష్, షాలిని, బండాపు రుక్మాంగారెడ్డి, సుబ్బారావు, దర్శి రమేష్, తాడిబోయిన సుబ్బారావు, భీమిరెడ్డి శరన్ కుమార్ రెడ్డి, మేడా చైతన్య, కలకోటి సునీల్ కుమార్, షేక్ మాలక్ బాబు, దుగ్గిరాల మండలం మహిళా విభాగ అధ్యక్షులు సంసోనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ స్ఫూర్తితో విద్యార్థులు సమాజానికి సేవ చేయాలి

## రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి. రామ్ ప్రసాద్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రోటరీ స్ఫూర్తితో విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎస్.వీ. రామ్ ప్రసాద్ అన్నారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో సోమవారం రోటరీ క్లబ్ ఇన్స్టాలేషన్ చార్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యుల చేత రోటరీ ఇంటర్నేషనల్ డిస్టిక్ 31 50 గవర్నర్ డాక్టర్ ఎస్వీ రామ్ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. రోట రాక్టర్ జొన్నాదుల కేదారేశ్వరి లక్ష్మి అధ్యక్షురాలిగా, రోట రాక్టర్ బండి సంజన కార్యదర్శిగా, రోటరక్టర్ చల్ల కార్తికేయ శ్రీరామ్ కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్వీ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ...రోటరాక్ట్ యువతకు సేవా దృక్పథం కలిగించే శక్తివంతమైన వేదిక అన్నారు. నిర్మల ఫార్మసీ విద్యార్థులు రోటరీ స్ఫూర్తితో ముందుకు సాగి సమాజానికి సేవ చేయాలన్నారు. రోటరీ క్లబ్ కార్యకలాపాలు యువతలో నాయకత్వం సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు. నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి మాట్లాడుతూ... నిర్మల ఫార్మసీ విద్యార్థులు రోటరాక్ట్ క్లబ్ ద్వారా సేవా విలువలను ఆచరించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సామాజిక బాధ్యత సేవా భావాన్ని పెంపొందించడంలో ఈ క్లబ్ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. నిర్మల ఫార్మసీ రోటారాక్ట్ క్లబ్ అధ్యక్షురాలు జొన్నాదుల కేదారేశ్వరి లక్ష్మి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం, విద్యార్థుల నాయకత్వం నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, రోటరీ విలువలను అనుసరించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్, సెక్రటరీ పారేపల్లి నిరంజన్ గుప్తా, మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, ప్రిన్సిపాల్ బి పాముల రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రేఖా నరేష్ బాబు, ఎం ఫార్మసీ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట




**వినుకొండ మేజర్ న్యూస్ :** "నారా వారి సారా వద్దు, నకిలీ మద్యం తో ప్రజల ప్రాణాలు తీయవద్దు అంటూ నినాదాలతో కార్యక్రమం సాగింది. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని అరికట్టాలని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ %ూాజ% మెంబర్ లివినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు వినుకొండ పట్టణం లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నిరసన ర్యాలీ. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది. కల్తీ మద్యంపై సీబీఐ విచారణ జరిపించాలని మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు డిమాండ్ చేశారు. ఈరోజు కల్తీ మద్యం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వంపై సీబీఐ విచారణ జరిపించాలని ఎక్సైజ్ సీఐ గారికి మరియు ఎస్సై గారికి వినతి పత్రం అందించిన .యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ %ూాజ% మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు మీడియా సమావేశం లో మాట్లాడుతూ కూటమి నాయకులు తమ జేబులు నింపుకునేందుకు నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ చాలామంది ప్రాణాలను బలిగొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తమకు అనుకూలంగా ఉన్న ప్రైవేట్ వ్యక్తులకు మద్యం తయారు చేయడానికి పర్మిషన్ ఇచ్చింది.. నకిలీ మద్యం తయారుచేసిన వాళ్లపైన ఇంకా ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు, నారా చంద్రబాబు నాయుడు గారు నకిలీ మద్యం కుంభకోణం పైన దర్యాప్తు చేయడానికి తమకు అనుకూలంగా ఉండే సిట్ అధికారులను నియమించారు, మేము సిట్ అధికారులతో కాకుండా సీబీఐ కు ఇచ్చి దర్యాప్తు చేయాలని అని డిమాండ్ చేస్తున్నాం. నకిలీ మద్యం కేసును సీబీఐకి ఇస్తే మాత్రమే కల్తీ మద్యం తాగి చనిపోయిన కుటుంబాలకు న్యాయం జరుగుతుంది. మా వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు వైన్ షాపులను ప్రభుత్వమే నడిపి ఎటువంటి కల్తీ లేకుండా చేసింది. వెంటనే సీబీఐ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం. నకిలీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అవకతవకలను గుర్తించి లైసెన్సులు రద్దుచేసి మద్యం షాపులు మళ్లీ ప్రభుత్వాలే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జన్మభూమి నగర్‌లో పోషణ మాసోత్సవాలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** పోషణ మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఈరోజు జన్మభూమి నగర్ నందు ఈసీసీఈ కార్యక్రమం నిర్వహించినారు. బాల్యారంబ దశలో మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీలో చేర్చాలి. వారికి అంగన్వాడి కేంద్రం నందు ఆటపాటలతో విద్య నేర్పిస్తారు. ఈ వయసులో పిల్లలలో అన్ని రకాల అభివృద్ధిలు జరుగుతాయి. 90 శాతం మెదడు అభివృద్ధి ఈ ఐదు సంవత్సరాలలోపు జరుగుతుంది. పిల్లలకు మంచి అలవాట్లు రంగులు గుర్తించుట, అంకెలు అక్షరాలు గుర్తించుట, మాటలు, ఆటలు, పాటలు, కథలు సృజనాత్మకత అన్ని అంగన్వాడీ కేంద్రంలో నేర్పిస్తారు.ఈ కార్యక్రమమునకు సీడీపీవో అరుణ కుమారి, సూపర్వైజర్ ఎం శ్రీదేవి, డాక్టరు కీర్తి, ఐటీసీ బంగారు భవిష్యత్ సంస్థ నుండి స్మిత, వీరనారాయణ, ఈ శైలజ, ప్రథమం నుండి స్వాతి, గ్రామ పెద్ద టిడిపి సీనియర్ నాయకులు తుమ్మేటి మురళి, అంగన్వాడి కార్యకర్త శివ లీల, పద్మావతి, సంధ్య, నాగమణి, పార్వతి పాల్గొన్నారు.



## మిర్చి యార్డ్ కార్యకలాపాలకు ఆటంకాలు వద్దు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మిర్చి యార్డ్ లో కార్యకలాపాలకు ఆటంకాలు కలిగించవద్దని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. సోమవారం మిర్చి యార్డ్ అధికారులు, ట్రేడర్లు, లారీ అసోసియేషన్ సభ్యులతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి యార్డు కార్యకలాపాలు సజావుగా జరుగుటకు అందరూ సహకరించాలన్నారు. గుంటూరు మిర్చి యార్డు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ప్రదేశం అని ఇటువంటి యార్డులో కార్యకలాపాలు ఆటంకం లేకుండా జరగడం వలన మరింత ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. ట్రేడర్లు లారీ సంఘ సభ్యులు సమన్వయంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. రెండు వర్గాలకు నష్టం లేకుండా ప్రశాంత వాతావరణంలో సానుకూల దృక్పథంలో సమస్య పరిష్కారం కావాలని పేర్కొన్నారు. ఇరువర్గాలు చర్చించిన అనంతరం వివరాలను సమర్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, ఉప రవాణా కమిషనర్ సీతారామరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఏ.చంద్రిక, ట్రేడర్లు, ఎగుమతిదారులు, లారీ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "నేటిదినపత్రిక సూర్య" ఎఫెక్ట్..

**నేటి దినపత్రిక సూర్య, పల్నాడు/ గుంటూరు బ్యూరో**

టపాకాసుల దందా అనే కథనం సోమవారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితం కాగా స్పందన లభించింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో రెవిన్యూ రెవిన్యూ, ఫైర్, వివిధ శాఖల అధికారులు కలిసి సంయుక్తంగా సత్తెనపల్లి లోని అనేక ఫైర్ క్రాకర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టపాకాయల నిర్వాహకుదారులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. నిబంధన ప్రకారం షాపులు నడుచుకోవాలని సూచించారు. ఇదే తరహాలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో క్రాకర్స్ షాపులపై తనిఖీలు నర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్ఈ అధికారులు హెచ్చరించినట్లు సమాచారం. కార్యక్రమంలో వివిధ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో 64 మంది కొత్త ఉపాధ్యాయులు



**దుర్గి, మేజర్ న్యూస్ :** దుర్గి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరోసారి విద్యా చైతన్యం ఊపందుకుంది. మండలానికి కేటాయించిన 79 పోస్టుల్లో 64 మంది కొత్త బోధనా గురువులు విధుల్లో చేరడంతో పాఠశాలలు ఉత్సాహ వాతావరణంతో కళకళలాడుతున్నాయి. సోమవారం దుర్గి మండల విద్యా కార్యాలయంలో నిర్వహించిన నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ విద్యాశాఖాధికారి గాదె రామకృష్ణారావు కొత్త గురువులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి యం.ఈ.ఓ 1 షేక్ ఖాసీం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇకనుంచి పిల్లలకు బడుల్లో సందడే సందడి. గురువుల కొరతలు లేకుండా ప్రభుత్వ పాఠశాలలు తిరిగి చైతన్యంతో నిండిపోతున్నాయి అని పేర్కొన్నారు. యం.ఈ.ఓ, 2 బెంజమిన్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో క్రమశిక్షణ, సమర్పణే ఘనతకు దారి. ప్రతి గురువు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకుడి గా నిలవాలి. డ్రాప్ అవుట్ లేకుండా 100 శాతం విద్యార్థులను పాఠశాలల్లో ఉంచడం మన ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్, ఎస్టీయూ, ఏటీఎఫ్ వంటి ఉపాధ్యాయ సంఘాల నాయకులు జి.వి. అనంతరామయ్య, అంగోతు శ్రీనివాసరావు, రవికుమార్, ఏడు కొండలు, అరుణ, సిఆర్పీలు మరియు కొత్తగా నియమితులైన బోధనా గురువులు పాల్గొన్నారు.కొత్త గురువుల రాకతో దుర్గి మండలంలోని పాఠశాలలు మరలా విద్యా స్ఫూర్తితో మార్మోగుతున్నాయి.

## అనధికార లాటరీ నిర్వాహకులపై దాడులు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీఒకుల్ జిందాల్ ఆదేశాల మేరకు లాలాపేట పోలీస్ పరిధిలోని ఏటుకూరు బైపాస్ రోడ్డు సమీపంలో ఆటోలో కూర్చుని సింగిల్ నంబర్ లాటరీ ఆడుతున్న నలుగురు వ్యక్తులను లాలాపేట పోలీస్ సిబ్బంది సహకారంతో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ బి సి ఐ శ్రీనివాస్ తెలిపారు. వారి వద్ద నుండి లాటరీ టిక్కెట్లు, పుస్తకాలు, మూడు సెల్ ఫోన్లు, రూ. 4,700 నగదు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఫార్మసీ - అమెరికా టెంపుల్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం



**గుంటూరు , మేజర్ న్యూస్ :** వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల అమెరికా, పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలోని టెంపుల్ యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా టెంపుల్ యూనివర్సిటీతో ఫార్మ్.డీ ప్రోగ్రామ్‌కు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న భారతదేశంలోని మొట్టమొదటి సంస్థగా విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అకాడెమిక్ పథకాలు చేపట్టడంతో పాటు, సాంస్కృతిక మరియు ఇంటర్ డిసిప్లనరీ అవగాహనను పెంపొందించనున్నామని తెలిపారు. అలాగే పాఠ్య ప్రణాళికలను సంయుక్తంగా రూపకల్పన చేసి, అంతర్జాతీయ సెమినార్లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్సులు నిర్వహించే యోచనలో ఉన్నామని వివరించారు. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల విద్యాసంస్థల మధ్య విద్యా, సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడతాయని, విద్యార్థులు మరియు అధ్యాపకులు ప్రపంచస్థాయి అనుభవాలు, పరిశోధనల్లో పాల్గొనే అవకాశాలు పొందుతారని తెలిపారు. టెంపుల్ యూనివర్సిటీ 1884లో స్థాపించబడిన 130 సంవత్సరాలకు పైబడిన చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఉన్నత విద్యాసంస్థగా డాక్టర్ రత్తయ్య తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో 30,000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇటలీ, జపాన్‌లలో కూడా దీని క్యాంపసులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికాలోని జాతీయ విశ్వవిద్యాలయాల్లో టాప్ 50 పబ్లిక్ స్కూల్స్, టాప్ 100 నేషనల్ యూనివర్సిటీల్లో స్థానం సంపాదించిందని, 17 కాలేజీలు, 640కి పైగా అకాడెమిక్ ప్రోగ్రామ్‌లు కలిగి ఉండి, ఆర్1 రీసెర్చ్ క్యాటగరీలో ఉందని తెలిపారు. ఈ అవగాహన ఒప్పందాన్ని సాధ్యమయ్యేలా చేసినందుకు ఫార్మ్.డీ ప్రోగ్రాం డీన్ డాక్టర్ సతీష్ ఎస్. గొట్టిపాటిని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయులు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# నకిలీ మద్యం కేసు సీబీఐకి అప్పగించాలి : మాజీ ఎమ్మెల్యే శివకుమార్



**తెనాలి, మేజర్ న్యూస్ :** కల్తీ మద్యం పై వైఎస్సార్ సీపీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా తెనాలి పట్టణంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. శివాజీ చౌక్ వద్ద నుండి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వరకు మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందించారు. వర్షం పడుతున్న నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. నకిలీ మద్యం నియంత్రించాలని కల్తీ మద్యంపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో కల్తీ మద్యం రాజ్యమేలుతున్నదని విమర్శించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో కల్తీ మద్యం అమ్మకాల ద్వారా కూటమి నాయకులు అక్రమ సంపాదిస్తున్నారన్నారు. కూటమి నాయకులకు కల్తీ మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారిందని ఆరోపించారు. మంత్రి మనోహర్ పాలనలో తెనాలిలో ఉదయం ఏడు గంటలకు మద్యం దుకాణాలలో అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. ఒక్కో మద్యం దుకాణం నుండి మంత్రికి రూ. 70 వేలు అందుతున్నాయని ఆరోపించారు. పట్టణంలోని రోడ్లు గుంతలమయంగా మారాయని అన్నారు. కుక్కల నియంత్రణలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ట్రాఫిక్ కు అంతరాయంగా రోడ్లపై ఆవుల సంచారం పెరిగిందన్నారు. అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం ఇందుకు కారణమన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో తెనాలి నియోజకవర్గంలో ఎన్ని రోడ్లు వేశారో మంత్రి మనోహర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నకిలి మద్యం కేసు సిబిఐ కి అప్పగించి దర్యాప్తు జరిపి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమిలో... నారావారి నకిలీ లిక్కర్

## చంద్రబాబు పాలకు వ్యతిరేకంగా వైసీపీ నిరసన



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మద్యం సిండికేట్, బెల్ట్ షాపులు, కల్తీ మద్యంతో. " కూటమి" ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం నకిలీ మద్యాంధ్రప్రదేశ్ గా .. మారిపోయిందని వైయస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి ఆరాధించారు. సోమవారం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కల్తీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న చంద్రబాబు నాయుడు విధానాలకు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. కార్యాలయం ముందు మహిళలు భారీ స్థాయిలో పాల్గొని కల్తీ మద్యం అరికట్టాలి, కల్తీ మద్యం సీఎం డౌన్ డౌన్, నారా వారి సారా అరికట్టాలి అంటూ నినాదాలు, కూటమి ప్రభుత్వ నేతల్ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సుధీర్ భార్గవరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి చంద్రబాబు నాయుడు గారు మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారి, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారని విమర్శించారు.. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీనాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచార ను విమర్శించారు..
–నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు బెల్ట్ షాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేయాలి, దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలనీ, నకిలీ మద్యంపై దక్షిణమే సిబిఐ దిర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్లు, మహిళా నాయకులు ,వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు

## కొల్లా రామన్ మృతి తీరని లోటు



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్ :** నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రామన్(59) సోమవారం ఉదయం అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందారు. వారి భౌతిక కాయాన్ని సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, కాపు వెంకట సుబ్బారావు, పసుపులేటి శేషగిరిరావు లు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ కొల్లా రామన్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలిపారు. నల్లమడ రైతు సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు అని తెలిపారు. గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వారి మృతికి సిపిఎం మండల కమిటీ తరపున సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో హైకోర్టు సీనియర్ న్యాయవాది మానుకొండ ఉపేంద్ర, మంచి పుస్తకం నిర్వాహకులు కాపు శ్రీనివాస్ లు ఉన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో పట్టణంలోని చినరావూరు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రెస్ట్ క్యాన్సర్రకాలు వచ్చినప్పుడు వచ్చేటటువంటి మార్పులపై డాక్టర్ కె అర్చన అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. రొమ్ము క్యాన్సర్ రొమ్ము కణాలలో కణితులు ఏర్పడే వ్యాధి. దీనిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందన్నారు. లక్షణాలలో రొమ్ము లేదా చంకలో గడ్డ ఏర్పడటం, నొప్పి, చనుమొనల నుండి స్రావం, చర్మం మందంగా మారడం, రొమ్ముల పరిమాణం లేదా ఆకారంలో మార్పులు వంటివి ఉంటాయి. రొమ్ము క్యాన్సర్‌లో అనేక రకాలు ఉన్నాయి, వాటిలో డక్టల్ కార్సినోమా ఇన్ సిటు, లోబ్యులర్ బ్రెస్ట్ క్యాన్సర్ వంటివి ఉన్నాయి. రొమ్ము క్యాన్సర్ లక్షణాలను అంగన్వాడీలకు వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు నెల్లూరు వెంకటేశ్వరరావు, కార్యదర్శ వెంకటనారాయణ, కన్నెగంటి మురళీకృష్ణ, డాక్టర్ చందు ఉదయభాస్కర్, పావులూరి రాంబాబు, అర్జున, విద్యాసాగర్, ఎండి రఫీ, డాక్టర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు పెట్టుబడి సాయం అందించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకం క్రింద రూ. 20వేలు పెట్టుబడి సాయం వెంటనే నూతన కౌలు చటం చేయాలని కోరుతూ సోమవారం తెనాలి తహసిల్దార్ కె.వి. గోపాలకృష్ణకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి శివకుమారి తో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన చట్టం దుర్మార్గం మైనదని తాము అధికారంలోకి వచ్చిన తరువాత మేలు కలిగించే చట్టం తీసుకు వస్తామని చెప్పి 18 నెలలు గడిచాయి. భూ యజమానుల సంతకం తో సంబంధం లేకుండా గ్రామ సభలు ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రుణాలు ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 18 నెలలు గడిచాయి.కానీ ఇంతవరకు అసెంబ్లీలో పెట్ట క పోవటం అన్యాయం అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు పంట సహాయం నష్టపరిహారం ఈ క్రాప్ పంటలు భీమా పంట అమ్ముకోవడం వంటి సౌకర్యాలు పొందేందుకు వీలుగా నూతన కౌలు చటం తీసుకుని రావాలని ఆయన కోరారు. కులాల తో సంబంధం లేకుండా పెట్టుబడి సాయం ఒకే విడతలో ఇవ్వాలి అని శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతుల, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి.

**- ఏపీ రైతు సంఘం డిమాండ్**



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** రైతుల, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు డిమాండ్ చేశారు. సోమవారం పెదనందిపాడు తహశీల్దార్ కు రైతాంగ సమస్యల మీద వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటశివరావు మాట్లాడుతూ మండలంలో యూరియా, డిఏపి కొరత తీవ్రంగా ఉందని, అదనుకు ఎరువులు అందించలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొరత లేకుండా ఎరువులు రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న శనగల సబ్సిడీ క్వింటాలుకు 5,850 రూపాయలకు ఇస్తామని చెబుతున్నారని, బహిరంగ మార్కెట్లో క్వింటాలకు 5,500 రూపాయలకు వ్యాపారస్తులు రైతుల వద్ద కొంటున్నారని తెలిపారు. 90 శాతం సబ్సిడీతో ఎర్ర శనగ విత్తనాలు అందించాలని కోరారు. సూక్ష్మ పోషకాలు జింకు, జిప్సం, బోరాన్ వంటివి గతంలో ఇచ్చిన విధంగా ఉచితంగా అందజేయాలని కోరారు. సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు అవసరమైన వారందరికీ అందించాలని కోరారు. కౌలు రైతులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు వారికి అందజేయాలని కోరారు. నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలు కల్పించాలని, 600 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కార్మికులకు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు, మద మంచి అప్పారావు, మాకినేని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

- అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం
- పిజిఆర్ఎస్ లో 152 అర్జీల రాక
- జిల్లా కలెక్టరు కృతికా శుక్లా




**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా స్వీకరించారు.జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 152 అర్జీలు అందాయని తెలిపారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** నకిలీ మద్యం తయారు చేస్తున్న దోషులను కఠినంగా శిక్షించాలని, నకిలీ మద్యం చాలా మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ప్రత్తిపాడు వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం నకిలీ మద్యం పై పోరుబాట కార్యక్రమం నియోజకవర్గం కేంద్రం ప్రత్తిపాడు లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నకిలీ మద్యం రాష్ట్రం లో ఎరులై పారుతుందని, ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, నారా లోకేష్ కు, పవన్ కళ్యాణ్ కు వాటాలు వేళుతున్నాయని మాకు అనుమానం గా ఉన్నదని, వాటిపై ఒక్కరూ కూడా నోరు మెదపకుండా ఉండటం అనుమానం గా ఉన్నదని అయన అన్నారు. నకిలీ మద్యం పై పూర్తి స్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల స్థానిక శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు గతంలో మాట్లాడిన మాటలు ఇందుకు నిదర్శనమని తురకపాలెం చాలా మంది మృతి చెందితే కల్తీ మద్యం తాగి మృతి చెందారని చెప్పారని కల్తీ మద్యం వలన ప్రాణాలు పోతున్నదని నిజమేనని కూటమి నాయకులు ఒప్పుకుంటున్నారని తెలియజేసారు. ఇటీవల జరిగిన అన్నవర్రు హాస్టల్ ఘటన లో విద్యార్థులు రాత్రి నుండి వాంతులు, విరోచనాలు అవుతుంటే వార్డెన్ కూడా అందుబాటులో లేరని, మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఎవరు స్పందించలేదని,ఈ విషయం పై రామాంజనేయులు మాట్లాడుతూ ఘటన విషయం పై ఘటన జరిగిన తర్వాత వెంటనే స్పందించామని చెప్పడం హాస్యాస్పదం గా ఉన్నదని చెప్పారు. తదనంతరం అబ్కారి శాఖ సీఐ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు షేక్ ఖాసీం పీరా, నల్లమోతు శివరామకృష్ణ, హనుమంతు యాదవ్, మన్నవ వీర నారాయణ, పిల్లి మేరీ, బాపతు వెంకటరమణ, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బాణా సంచా అమ్మితే కఠిన చర్యలు : ఆర్డీవో



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణాసంచా విక్రయించే దుకాణదారులు అన్ని అనుమతులు ఉంటేనే విక్రయించాలని, అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని పలు బాణాసంచా దుకా ణాలలను రెవిన్యూ, ఫైర్ ఇతర అనుబంధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ధూళిపాళ్ళ గ్రామము నందు గల విగ్నేశ్వర ఫైర్ వర్క్స్, నందిగామ గ్రామము పరిధిలోని పార్వతీ ఫ్యాషన్స్ దీపావళి బాణాసంచా దుకాణము ,నందిగామ గ్రామము పరిధిలోని వెంకట సాయి ఏజెన్సీ బాణాసంచా దుకాణము, సత్తెనపల్లి పట్టణ పరిధిలోని లిఫిరోజ్ బాణాసంచా దుకాణములను పరిశీలించి, లైసెన్సులు మరియు రికార్డులను తనిఖీ చేసి , ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలకు అవసరమైన సూచనలను అందించి, వాటికి సంబంధించి వాటర్, ఇసుక అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలుదారులు పరిమితిన్నలు ఉంటేనే వారికి అమ్మకాలు జరపాలని తెలిపారు.

# పేదలందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వాలి : సిపిఎం



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సుందరయ్య నగర్, వికలాంగుల కాలనీలలో నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ళపట్టాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ వినుకొండ మండల కమిటీ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెండు కాలనీలలోని పేదలు పల్నాడు రోడ్డులోని సిపిఎం కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకుసోమవారం ర్యాలీ నిర్వహించి,ధర్నాను చేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా రెండు కాలనీలో నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వడంలో తాచారం చేస్తున్నారని చెప్పారు. వర్షం కురిస్తే వరదలు నివాసం ఉందాల్సి వస్తుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ సుందరయ్య నగర్ కాలనీలో మరుగు కాలువలు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళ చీకట్లో మగ్గాల్సి వస్తుందని ఇంటింటికి కరెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం లేక చిన్నారులు గర్భిణీలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. రేషన్ తీసుకోవాలంటే కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఆ ప్రాంతంలో రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. వికలాంగుల కాలనీలో ఇంటింటికి కులాయి లేక వికలాంగులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన పార్టీ మండల కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఆందోళన ఉద్ధృతం చేసే పట్టాలు సాధించేంత వరకు శ్రమించేది లేదని చెప్పారు. అధికారులు, నాయకులు సమస్యను గుర్తించి తక్షణమే రెండు కాలనీలలో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎం రామకృష్ణ, టీ గంగాధరరావు, శరమ్మ, అలివేలమ్మ, గాలేమ్మ, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల అదాలత్



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారుల అదాలత్ మంగళవారం మాచర్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య తెలిపారు. ఈ అదాలత్లో విజయవాడ సీజీఆర్ఎఫ్ ప్రతినిధిగా జిల్లా సెషన్స్ మాజీ జడ్జి విక్టర్ ఇమ్మానియేల్ పాల్గొననున్నారు. మాచర్ల డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వినిపించి పరిష్కరించుకునే మంచి అవకాశం ఇది అని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులందరూ ఈ కార్యక్రమానికి హాజరై తమ ఫిర్యాదులు, సూచనలు సమర్పించాలని ఈఈ సింగయ్య కోరారు.

# మద్యం మాఫియాపై చర్యలు తీసుకోవాలి : వైసీపీ

**మాచర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కల్తీ, నకిలీ మద్యం విక్రయం భయానక స్థాయికి చేరుకుందని, ప్రజల ప్రాణాలను తీస్తున్న ఈ మద్యం మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కల్తీ మద్యం వ్యాపారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యకర్తలు "నారా వారి సారా వద్దు - ప్రజల ప్రాణాలు తీయొద్దు" అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కార్యాలయం వరకు సాగి, అనంతరం స్థానిక ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ – "నకిలీ మద్యం తయారీ, సరఫరాపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కల్తీ మద్యం వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తు జరగాలి. నకిలీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వినుకొండ అర్బన్ ఎస్ఐగా ఆర్.ఉదయలక్ష్మి



**వినుకొండ: మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వినుకొండ పట్టణ ఎస్ఐ గా రేపూడి ఉదయలక్ష్మి సోమవారం నూతనం గా బాధ్యతలు చేపట్టినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వినుకొండ పట్టణంలోని మహిళల పట్ల అసభ్యకరంగాను, దురుసుతనం గాను ప్రవర్తించిన, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన, వారిని చట్టపరం గాను కఠినంగా శిక్షిస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెచ్చరించినారు. అందులో భాగంగా సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించినారు.

# పట్టణ త్రీ టౌన్ సీఐగా సాంబశివరావు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణ త్రీ టౌన్ సీఐగా ఎస్ సాంబశివరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన రమేష్ బాబు శనివారం బదిలీపై వెళ్లారు. 2004 బ్యాచ్ కు చెందిన సాంబశివరావు ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు ప్రకాశం జిల్లాల్లోని పలు చేశారు. వీఆర్ నుండి ఆయన బదిలీపై తెనాలి త్రీ టౌన్ పోలీస్టేషన్ కు వచ్చారు. అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. రౌడీషీటర్లు హద్దుదాటితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గోళ్ళపాడు వీఆర్ఏ గాలియ్య మృతి

**నివాళులర్పించిన తహశీల్దార్ నగేష్ - 25వేల ఆర్థిక సాయం**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ముపళ్ల మండల పరిధిలోని గోళపాడు గ్రామానికి చెందిన వీఆర్ఏ పరిమి గాలియ్య విధి నిర్వహణలో ఉండి ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ నగేష్ సోమవారం వీఆర్ఏ మృతదేహాని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ప్రభుత్వం నుంచి వచ్చే సాయాన్ని వేగంగా వచ్చేలా కృషి చేస్తానన్నారు .తక్షణ ఆర్థిక సాయం గా రూ. 25 వేలు మట్టి ఖర్చులు కింద అందించారు. ఆయనతోపాటు ఆర్ఐ ఆంజనేయులు, ఇతర రెవెన్యూ సిబ్బంది ,,లు వీఆర్వోలు , వీఆర్ఏ లు స్థానిక పెద్దలు తదితరులు ఉన్నారు

## అన్న క్యాంటీన్‌ల వద్ద పరిశుభ్రత పాటించాలి : కమిషనర్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని, పర్యవేక్షణ కోసం విధులు కేటాయించిన వార్డ్ సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షణ చేసి, ఏమైనా లోపాలు గుర్తిస్తే నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పల్నాడు బస్టాండ్ సెంటర్లోని అన్న క్యాంటీన్‌ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుం టున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్ల పరిసరాల్లో ఆహారం తీసుకునే వారికి ఇబ్బంది లేకుండా పరిశుభ్రత పాటించా లన్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, మౌలిక వసతులు కల్పించేలా పర్యవేక్షణ కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శులను కేటాయించామని, వారు నిర్దేశిత సమయంలో క్యాంటీన్లో ఉండాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఉప్పలపాడు సర్పంచ్‌గా మొగిలి మంగమ్మ

### 12 మంది వార్డు సభ్యులచే ఏకగ్రీవంగా ఎన్నిక



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామ సర్పంచ్‌గా మొగిలి మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని మొత్తం 12 మంది వార్డు సభ్యుల సమ్మతితో ఆమెను సర్పంచ్‌గా ఎన్నుకోవడం విశేషం. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, ప్రభుత్వ వైద్యశాల, గ్రామ సచివాలయ స్థలదాత తాడి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ., నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మొగిలి మంగమ్మకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొని మంగమ్మను అభినందించారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116
పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307

# నరసరావుపేట అధికార టిడిపిలో గందరగోళం

### వైసీపీ హయాంలో టీడీపీకి చుక్కలు చూపిన అధికారికి కూటమి ప్రభుత్వంలో అందలం

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**


పల్నాడు జిల్లాలోని నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా షేక్ ఫిరోజ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోస్టల్ రీజియన్ ఐజీ కార్యాలయంలో సేవలందించిన ఫిరోజ్, ఇప్పుడు ఈ కీలక పోస్టింగ్‌తో స్థానిక పోలీసింగ్‌లో మార్పులు తీసుకురావాలని భావిస్తున్నారు. అయితే ఈ నియామకం స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలకు ఇబ్బందులు కలిగించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న ఫిరోజ్‌కు, ప్రస్తుత టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మంచి పోస్టింగ్ ఇవ్వడం పట్ల టీడీపీ వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటివరకు నరసరావుపేట వన్ టౌన్ సీఐగా సేవలందించిన ఎం.వి. చరణ్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. ఫిబ్రవరి నెలలో సీఐ చరణ్‌తో పాటు మరో ఎస్ఐ వైసీపీకి చెందిన ప్రస్తుత సత్తెనపల్లి ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, ఒక వైసీపీ కార్యకర్త జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఫొటోలు బయటపడడంతో పాటు మరికొన్ని ఆరోపణలు రావడంతో ఈ బదిలీ జరిగినట్లు సమాచారం. వైసీపీ నాయకుని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నందుకే సిఐ చరణ్ ని బదిలీ చేస్తే, టీడీపీ ఎమ్మెల్యేకి ఛాలెంజ్ విసిరిన సీఐ ఫిరోజ్ కు పోస్టింగ్ ఇవ్వటం ఏమిటనే సందేహం కల్గుతుంది. ఈ నేపథ్యంలో ఫిరోజ్ నియామకం మరింత రాజకీయ రంగు పులుముకుంది. ఫిరోజ్ గత చరిత్రను పరిశీలిస్తే, వైసీపీ హయాంలో ఆయన రెచ్చిపోయారని, టీడీపీ మద్దతుదారుల ఓట్ల తొలగింపు సహా ఆ పార్టీ నేతలకు చుక్కలు చూపారని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా, గత ఎన్నికలకు ముందు పర్చూరు నియోజకవర్గంలో ఫాం-7 ద్వారా టీడీపీ మద్దతుదారుల ఓట్లు తొలగించేందుకు బీఎల్‌ఓలను బెదిరించారని ఫిరోజ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఫిరోజ్‌తో పాటు మరో ముగ్గురు పోలీసులు ఇలాంటి వ్యవహారాల్లో పాల్గొన్నారని చెప్పబడుతోంది. దీంతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఆ నలుగురు అధికారులను సస్పెండ్ చేశారు. పర్చూరులో వైసీపీ అభ్యర్థికి బహిరంగంగా మద్దతు ఇచ్చి, ఏలూరిని ఓడిస్తానని ప్రకటనలు చేసిన ఫిరోజ్‌కు ఇప్పుడు నరసరావుపేటలో కీలక పోస్టింగ్ ఇవ్వడం పట్ల టీడీపీ వర్గాలు భగ్గుమంటున్నాయి. ఫిరోజ్‌ను ఇక్కడికి తీసుకురావడంలో ఓ పార్టీ నేత కీలక పాత్ర పోషించినట్టు సమాచారం. అక్రమార్కులకు సహకరించిన అధికారిపై చర్యలు తీసుకోకపోగా, మంచి పోస్టింగ్ ఇవ్వడం ఏమిటని కొందరు టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం సర్వత్రా విమర్శలు రేపుతోంది. ఈ నేపథ్యంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు సొంత పార్టీ నుంచి వ్యతిరేకత ఉన్నట్లు నియోజకవర్గంలో చర్చలు జరుగుతున్నాయి. పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తమ సామాజిక వర్గం అయిన కమ్మ వర్గాన్ని అనుకూలంగా మలచుకుని, బీసీ ఎమ్మెల్యే అరవింద బాబుకు వ్యతిరేకంగా జనసేన ఇంచార్జ్ సయ్యద్ జలానీతో కలిసి గ్రూప్ తయారు చేసినట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నారా చంద్రబాబు నాయుదు సామాజిక వర్గం వారు నియోజకవర్గంలో ఏకమై అరవింద బాబుకు వ్యతిరేకంగా పనులు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. అధికారుల బదిలీలు, జాయిన్‌లు ఇలాంటి రాజకీయ డైనమిక్స్‌తో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాలపై అధికారిక ధ్రువీకరణ లేదు, మరియు ఇవి స్థానిక చర్చలు మాత్రమే. ఈ నియామకం పోలీసు విభాగంలో రాజకీయ ప్రభావాలను మరోసారి హైలైట్ చేస్తోంది. ప్రభుత్వం ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందో వేసి చూడాలి.

# మిషన్ గ్రీన్‌గా గుంటూరు : కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్లకు ఇరువైపులా, డివైడర్లలో మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా ఆహ్లాదాన్ని అందించే మొక్కలను నాటాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఉద్యావన విభాగ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ జెకెసి కాలేజీ రోడ్, సమ్మర్ పేట, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఈ సీజన్ లో మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా 5 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా వార్డ్ ల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్దం చేశామన్నారు. నగరపాలక సంస్థ ఉద్యానవన అధికారులు ప్రధాన రోడ్లకు ఇరువైపులా, డివైడర్లలో మొక్కలను విరివిగా నాటాలన్నారు. ఇప్పటికే డివైడర్లలో ఉన్న మొక్కలను సంరక్షించడానికి శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం సమ్మర్ పేటలో మౌలిక వసతుల కల్పనపై స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి, సదరు ప్రాంతంలో త్రాగునీరు అందించడానికి నూతన పైప్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఏఈని ఆదేశించారు. అలాగే ప్రతి రోజు పారిశుధ్య కార్మికులు ఇంటింటి నుండి చెత్త సేకరణ చేసేలా ప్రజారోగ్య అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా అర్జీలకు పరిష్కరించాలి : మేయర్ రవీంద్ర




**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 28 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా 47 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 8, ఇంజినీరింగ్ విభాగం 18, రెవెన్యూ విభాగం 10, ప్రజారోగ్య విభాగం 6, ఉపా సెల్ విభాగం 4 , అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దండి : ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలని, నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 98 మంది నూతన ఉపాధ్యా యులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, వారందరికీ ఆయన అభినందనలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వ హయంలో ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పాటు పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.